క్లుప్తంగా

సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి



శిక్షణలో మాట్లాడుతున్న ఈఓపీఆర్డీ కర్రి హరికృష్ణ సత్యరెడ్డి

కొత్తపల్లి: గ్రామాల్లో అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఈఓపీఆర్డీ కర్రి హరికృష్ణ సత్యరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీల సుస్థిరమైన అభివృద్ధిపై గ్రామ సర్పంచులకు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ కొత్తపల్లి సెక్టార్ సూపర్వైజర్ అనంతలక్ష్మీ, ఏఓ వాడ్రేవు చలమయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సామర్లకోట అధికారులు

మున్సిపాలిటీ

మున్సిపల్ కమిషనర్	98499 05808
మున్సిపల్ మేనేజర్	98499 07118
మున్సిపల్ డీఈ	96769 68282
మున్సిపల్ ఏఈ	98499 07122
మున్సిపల్ ఆర్వో	98499 07120
మున్సిపల్ ఆర్ఐ	90146 00920
మున్సిపల్ టీపీఓ	98499 07123
శానిటరీ ఇన్స్పెక్టర్	77024 48282
అకౌంట్స్ ఆఫీసర్	98499 02447
ప్రభుత్వాస్పత్రి	
సూపరింటెండెంట్	80082 88125
పశు సంవర్ధక శాఖ ఏడీ	94418 60299
తహసీల్దార్	98499 03876
ఎంఈఓ-1	85558 71069
ఎంఈఓ-2	94410 73418
ట్రాన్స్‌కో ఏడీఈ	94408 12600
ట్రాన్స్‌కో ఏఈ	94408 12634

పట్టించుకునే వారేరి!?

- ఆర్టీసీ కాంపెక్స్ వద్ద అక్రమ నిర్మాణాలు
- షాపుల నిర్మాణంపై నిరసనల వెల్లువ
- మామూళ్ల మత్తులో అధికారులు
- ప్రజలకు ప్రమాదాల భయం

పెద్దాపురం: అసలే ఇరుకు మార్గం. నిత్యం రద్దీగా ఉండే ప్రధాన కూడలి. ఆర్టీసీ బస్సు మలుపు తిప్పుతుండగానే ప్రమాదాలు జరిగిన సంఘటనలు అనేకం. ఇదీ స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నెలకొన్న దుస్థితి. దీనికితోడు అనధికార నిర్మాణాలకు కొందరు తెరలేపడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కౌన్సిల్ సమావేశాల్లోనూ ప్రజలకు ఇబ్బంది కలిగించే నిర్మాణాలను ఆపాలని ఆదేశించినా, కొంతమంది మున్సిపల్, ఆర్టీసీ అధికారులు మామూళ్ల మత్తుతో నిర్మాణాలను చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు.

పెద్దాపురం ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుక నుంచి బస్సులు తిరిగే మలుపు అత్యంత ప్రమాదకరం. అటువంటి ఇరుకు దారిని ఆనుకుని ఆర్టీసీ కాంప్లెక్స్‌లో షాపింగ్ నిర్మాణమంటూ సామర్లకోట మండలం అచ్చంపేటకు చెందిన ఓ కాంట్రాక్టర్ అనధికార కట్టడాన్ని చేపట్టడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బస్టాండ్ ఆవరణ నుంచి బస్సులు బయటకు వచ్చే సమయంలో పలుమార్లు ప్రమాదాలు చోటుచేసుకున్న సంఘటనలు ఉన్నాయి. అయినప్పటికీ ప్రభుత్వ శాఖల సమన్వయ లోపంతో అక్రమ కట్టడాలు మితిమీరుతున్నా సంబంధిత ఉన్నతాధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీనిపై మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉండగా, ఆ స్థలం ఆర్టీసీది కాబట్టి తమకు సంబంధం లేదంటూ మిన్నకుండిపోతున్నారు. అక్కడున్న



బస్టాండ్ వద్ద నిర్మిస్తున్న అనధికార షాపింగ్ కాంప్లెక్స్

చిన్నపాటి మలుపు వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తయితే.. మరింత ట్రాఫిక్ స్తంభించే అవకాశం ఉంది. అయినప్పటికీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడంపై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

అనుమతులు లేకుండా..

వాణిజ్య సముదాయాల నిర్మాణాలకు సంబంధించి ముందస్తుగా మున్సిపల్ అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉన్నా, అవేమీ లేకుండానే నిర్మాణాలు చేపట్టడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ఈ విషయమై పట్టణ ప్రణాళికాధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంతో మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి



ఇదే ప్రమాదకర మలుపు

పడుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్‌కు వచ్చే వారికి ఇరువైపులా రాకపోకలు పూర్తి స్థాయిలో స్తంభించే అవకాశం ఉందని పలువురు వాపోతున్నారు. దీనిపై ఆర్టీసీ డీఎం మనోహర్‌ను వివరణ కోరగా, కాంప్లెక్స్‌ను ఆనుకుని ఉన్న స్థలంలో తాత్కాలిక నిర్మాణాలు చేపట్టామన్నారు.

నోటీసులు జారీ చేశాం

ఆర్టీసీ కాంప్లెక్స్‌లో వాణిజ్య సముదాయాల నిర్మాణంపై ఆర్టీసీకి ఎటువంటి అనుమతులు లేవు. దీనిపై సంబంధిత అధికారులకు నోటీసులు కూడా జారీ చేశాం. నిర్మాణ స్థలం మున్సిపాలిటీ గతంలో రవాణా శాఖకు అప్పగించింది. దీంతో ఆ శాఖ ద్వారానే షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం జరుపుతున్నారు. భవిష్యత్తులో రోడ్డు విస్తరణ చేపడితే.. వాటిని తొలగించాల్సి ఉంటుంది. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్మాణం చేపట్టాలని సూచించాం.

– కేవీ పద్మావతి, మున్సిపల్ కమిషనర్, పెద్దాపురం

'తమ్ముడి' అండదండలతో..

పట్టణానికి చెందిన ఓ తెలుగు తమ్ముడి పోద్బలంతో ఈ వ్యవహారం సాగుతున్నట్టు సమాచారం. మున్సిపల్ కౌన్సిల్ వ్యతిరేకించినా సంబంధిత కాంట్రాక్టర్ అతడి అండదండలు చూసుకుని సముదాయ నిర్మాణాన్ని ముమ్మరం చేసినట్టు చెబుతున్నారు. షాపింగ్ కాంపెక్స్‌లో ఐదు దుకాణాలను నిర్మించి, ఒక్కో దుకాణానికి వేలాది రూపాయల అద్దె దండుకునేందుకు అడ్వాన్సులు కూడా తీసుకున్నట్టు చెప్పుకొంటున్నారు. ఆర్టీసీకి కట్టేది కొంచెమే అయినా, షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా నెలకు రూ.లక్షకు పైగా అక్రమార్జన చేసేందుకు మార్గం ఏర్పర్చుకున్నారంటే, ఆర్టీసీ అధికారులకు ఏ మాత్రం మూముళ్లు అందించారోనని స్థానికులు చెవులు కొరుక్కుంటున్నారు.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు కృషి చేయాలి

– ఎంపీడీఓ హిమమహేశ్వరి



సర్పంచ్‌కు సర్టిఫికెట్ అందజేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ

సామర్లకోట: రెండు రోజుల పాటు శిక్షణలో నేర్చుకున్న సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను అమలు చేయడానికి సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని ఎంపీడీఓ కె.హిమమహేశ్వరి అన్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై నిర్వహించిన శిక్షణ ముగింపు సందర్భంగా బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుస్థిరాభివృద్ధి అంశాలకు సంబంధించి గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి ప్రజల అవసరాలను గుర్తించాలన్నారు. ఆ విధంగా గుర్తించిన అవసరాలకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఆయా గ్రామాలలో తయారు చేసిన ప్రణాళికల ఆధారంగా ప్రభుత్వానికి నివేదిక అందజేస్తే, నిధులు మంజూరు అవుతాయని చెప్పారు. ఆ నిధులను అవసరాలకు మాత్రమే కేటాయించాల్సి ఉంటుందన్నారు. రెండో రోజు శిక్షణను బి.సుభాషిణి, ఎం.భైరవమూర్తి, పి.పుల్లయ్య, కె.శ్రీనివాసరావు నిర్వహించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, ఎంపీడీఓ హిమమహేశ్వరి సర్టిఫికెట్లు అందజేశారు.

సమ్మె విరమణ

సామర్లకోట: గత పది రోజులుగా సమ్మె చేస్తున్న మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం అవుట్ సోర్సింగ్ సిబ్బంది సమ్మెను విరమించినట్లు బుధవారం సాయంత్రం తెలిపారు. యూనియన్ అధ్యక్షుడు వి సీతారామరాజు విలేకర్లతో మాట్లాడుతూ, రెండు నెలల్లో కార్మికుల సమస్యను పరిష్కరిస్తామని డీఎంఏ హామీ ఇవ్వడంతో సమ్మెను విరమించామని చెప్పారు.

సైనిక్ స్కూల్‌లో దరఖాస్తుల ఆహ్వానం

సామర్లకోట: విద్యార్థులు సైనిక్ పాఠశాలల్లో చేరడానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి వై.శివరామకృష్ణయ్య తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, 2025-26 విద్యా సంవత్సరంలో ఆరు, తొమ్మిది తరగతుల్లో ప్రవేశాలకు ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం ఐదు, ఎనిమిది తరగతుల వారు దరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు. ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 7.5 శాతం, రక్షణ శాఖలో పని చేస్తున్న, మాజీ సైనిక ఉద్యోగుల పిల్లలకు 25 శాతం సీట్లు కేటాయించినట్టు వివరించారు. దీనికోసం ప్రవేశ పరీక్ష, వైద్య పరీక్షలలో అర్హత సాధించాలన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఇంటర్మీడియెట్ వరకు విద్య, వసతితో పాటు, ఎన్‌సీసీ, యోగా, చిత్రలేఖనం, సంగీతం, ఫుట్‌బాల్, వాలీబాల్, బాస్కెట్ బాల్, క్రికెట్, ఈత, గుర్రపు స్వారీపై శిక్షణ ఉంటుందన్నారు. రాత పరీక్షకు రాజమహేంద్రవరం, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం పరీక్షా కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. ఆసక్తి కలిగిన విద్యార్థులను వచ్చే ఏడాది జనవరి 28లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



నవరలో సమస్యలపై ఆరా తీస్తున్న తహసీల్దార్

- తహసీల్దార్ చంద్రశేఖరరెడ్డి

సామర్లకోట: ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కొప్పూరి చంద్రశేఖరరెడ్డి అన్నారు. మండలంలోని నవర గ్రామంలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రతి గ్రామంలోను సదస్సులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. రైతుల దస్తావేజుల్లోను, వారి స్వాధీనంలో ఉన్న భూమి మరొకరికి రికార్డు అయితే రీ సర్వేలో మార్పు చేసి సమస్యలను పరిష్కరిస్తారని వివరించారు. భూములకు సంబంధించిన వాస్తవ పరిస్థితులపై ప్రతి రైతు సహకరించాల్సి ఉంటుందన్నారు. అవసరమైతే నోటీసులిచ్చి రైతులకు న్యాయం చేస్తారని చెప్పారు. ప్రతి రైతు ఈ రీ సర్వే గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గత రీ సర్వే గ్రామసభల్లో ఆర్జీలు ఇచ్చిన వారు తిరిగి దరఖాస్తులు ఇవ్వనవసరం లేదన్నారు. సదస్సులో సబ్ డివిజన్ కోసం మూడు, విస్తీర్ణంలో వ్యత్యాసం సరిచేయాలని ఐదు ఆర్జీలు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ వై శ్రీనివాసు, మండల సర్వేయర్ పి.సీతారామాచార్యులు, గ్రామ సర్వేయర్లు సీహెచ్ నరసింహమూర్తి, బి జనార్దన్, ఎస్ దయాకిరణ్, డి.మోషే, వీఆర్వోలు కె.చంద్రబాబు, ఎం దుర్గాప్రసాద్, ఎండీ ఖాదర్‌వలీ, ఆర్ కొండలరావు పాల్గొన్నారు.



అమరవిల్లిలో మాట్లాడుతున్న డిప్యూటీ తహసీల్దార్ మురళీకృష్ణ

అమరవిల్లిలో..

కొత్తపల్లి: గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్టు డిప్యూటీ తహసీల్దార్ మురళీకృష్ణ అన్నారు. అమరవిల్లిలో బుధవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ సదస్సులో అందిన ప్రతి దరఖాస్తు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రాజధానికి తొలగిన అవరోధాలు

మంత్రి నారాయణ

సామర్లకోట: అమరావతి రాజధాని పనులకు అవరోధాలను అధిగమించినట్టు మంత్రి నారాయణ తెలిపారు. బుధవారం అచ్చంపేటలోని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప స్వగృహంలో టీడీపీ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రి విలేకర్లతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తిరిగి రాజధాని నిర్మాణం కోసం పనుల ప్రక్రియ ప్రారంభించామని చెప్పారు. మెటీరియల్ విలువ పెరగడంతో రూ.45 వేల కోట్లతో పనులు చేపట్టడానికి నిర్ణయించామన్నారు. పెరిగిన రేట్ల ప్రకారం రూ.62 వేల కోట్లు ఖర్చవుతుందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర నిధులతో పాటు, హడ్కో బ్యాంకు రుణాలతో నిధులు సమకూర్చుకుంటున్నట్టు వివరించారు. టెండర్లు పూర్తయ్యాక జనవరిలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఎమ్మెల్యేలు చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, వనమాడి వెంకటేశ్వరరావు, టిడ్కో చైర్మన్ అజయ్‌కుమార్, పలువురు నేతలు ఉన్నారు. ఇలాఉండగా మున్సిపాలిటీ అవుట్ సోర్సింగ్ సిబ్బంది తమ సమస్యలపై మంత్రికి వినతిపత్రం అందజేశారు.



మంత్రి నారాయణతో సమావేశమైన ఎమ్మెల్యేలు

వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడిగా పాగా సురేష్



సామర్లకోట: వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడిగా పాగా సురేష్‌కుమార్‌ను నియమిస్తూ మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నుంచి ఉత్తర్వులు వచ్చాయని పార్టీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ దవులూరి దొరబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీకి సంబంధించి వివిధ కమిటీల నియామకాల్లో భాగంగా పార్టీ పట్టణ అధ్యక్షుడిగా యువకుడు, ఉత్సాహవంతుడైన పాగా సురేష్‌కుమార్‌కు పదవి కేటాయించారన్నారు. ఈ సందర్భంగా సురేష్‌కుమార్‌ను పలువురు పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

నాట్ల సమయంలో జాగ్రత్తలు పాటించాలి



నాగులపల్లిలో వరుసలో వరి నాట్లు వేస్తున్న కూలీలు

కొత్తపల్లి: నాణ్యమైన వరినారు నాటితే రైతులకు మంచి దిగుబడి వచ్చే అవకాశం ఉందని గొల్లప్రోలు మండల వ్యవసాయ శాఖ అధికారి సత్యనారాయణ అన్నారు. బుధవారం కొత్తపల్లి కార్యాలయానికి వచ్చిన ఆయన మాట్లాడుతూ వరి నారు సంరక్షణ, నాటే విధానంపై అవగాహన కల్పించారు. నారుమడి 10-12 రోజుల వ్యవధిలో 3 దఫాలు దుక్కులు దున్ని చదును చేయాలి. నీరు పెట్టడానికి, తీయడానికి అనుకూలంగా ఉన్న మడులను ఏర్పాటు చేసుకోవాలి. రెండు సెంట్లు నారుమడికి రెండు కిలోలు రెండు విడతలుగా వేయాలి. విత్తన సమయంలో కిలో భాస్వరం, కిలో పొటాష్ వేసుకోవాలి. మొలక కట్టిన విత్తనాలను సెంటు నారుమడికి 5కిలోలు చొప్పున వేసుకోవాలి. ఆకు విచ్చుకునే వరకూ ఆరుతడులనిచ్చి తరువాత పలుచగా నీటి తడులను అందించాలి. నారుమడిలో జింక్ లోపం గమనిస్తే లీటరు నీటికి 2 గ్రాముల జింక్ సల్ఫేట్‌ను పిచికారీ చేయాలి. విత్తనాల జల్లిన 10 రోజులకు కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు సెంటు నారుమడికి 160 గ్రాముల చొప్పున వేసుకోవాలి. వరి నారు తీయడానికి వారం రోజుల ముందు సెంటు నారుమడికి 160 గ్రాముల చొప్పున కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు తక్కువ నీటిలో వేయాలి. నాట్లు వేయడానికి 10 రోజుల మందు పొలాలను మూడు దుక్కులు చేసి వదిలేయాలి. నాటు వేసేటప్పుడు స్వల్ప కాలిక రకాలకు చదరపు మీటరుకు 66 కుదుళ్లు, మధ్యకాలిక రకాలకు 44 కుదుళ్ళు, దీర్ఘకాలిక రకాలకు 33 కుదుళ్లు ఉండేలా నాట్లు వేసుకోవాలి. నాటిన సమయంలో ప్రతి రెండు మీటర్లకు 25 సెంటీమీటర్లు కాలిబాట వేసుకోవాలి. ముఖ్యంగా రైతులు ఆకుమడి వేసుకునే విత్తనాలను మొలక కట్టుకుని 80 శాతం పైగా మొలకెత్తిన విత్తనాలను మాత్రమే ఎంపిక చేసుకోవాలి.

రేపటి నుంచి సీపీఎం జిల్లా మహాసభలు

పెద్దాపురం: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఎం) కాకినాడ జిల్లా 24వ మహాసభలు శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు పట్టణంలో జరుగుతాయని పార్టీ జిల్లా కన్వీనర్ రాజశేఖర్ తెలిపారు. స్థానిక వరహాలయ్యపేట యాసలపు సూర్యారావు భవనంలో బుధవారం పార్టీ మండల కన్వీనర్ డి.క్రాంతికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బహిరంగ సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ, భవిష్యత్తు పోరాటాలకు మహాసభ రూపకల్పన చేస్తుందన్నారు. మూడేళ్ల కాలంలో సీపీఎం చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. ఈ సభలకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు హాజరవుతారన్నారు. క్రాంతికుమార్ మాట్లాడుతూ, 20వ తేదీన ఫొటో ఎగ్జిబిషన్, కవితా గోష్ఠి, 21న ఉదయం మున్సిపల్ సెంటర్ నుంచి భారీ ప్రదర్శన, సాయంత్రం మెయిన్ రోడ్డులో బహిరంగ సభ, 22న కొప్పుల వెలమ సంఘ భవనంలో ప్రతినిధుల సభ ఉంటాయని వివరించారు. మూడు రోజుల పాటు జరిగే మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీలపల సూరిబాబు, సిరిపురపు శ్రీనివాస్, కేదారి నాగు, తదితరులు పాల్గొన్నారు.



మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న రాజశేఖర్ తదితరులు

రైల్వే టైమ్ టేబుల్

సామర్లకోట మీదుగా విజయవాడ వైపు వెళ్లు రైళ్లు

రైలు నెంబరు	ఎక్కడ నుంచి ఎక్కడకు	సర్వీసు	రాక	పోక
20805	విశాఖపట్నం - న్యూఢిల్లీ	ప్రతిరోజు	00-08	00-10
12703	హౌరా - సికింద్రాబాద్	ప్రతి రోజు	00-44	00-45
11020	భువనేశ్వర్-బెంగళూరు	ప్రతిరోజు	00-54	00-55
17220	విశాఖపట్నం-మచిలీపట్నం	ప్రతిరోజు	01-04	01-05
12552	కామాఖ్య - బెంగళూరు	శుక్ర	01-08	01-10
22883	పూరి - బెంగళూరు	శని	01-23	01-25
22707	విశాఖపట్నం-తిరుపతి	మంగళ, శుక్ర, ఆది	01-23	01-25
18519	విశాఖ-లోకమాన్యతిలక్	ప్రతి రోజు	01-43	01-45
22859	పూరి - చెన్నై సెంట్రల్	సోమ	03-13	03-15
22825	షాలిమార్-చెన్నై సెంట్రల్	బుధ	03-44	03-35
17258	కాకినాడ-విజయవాడ	ప్రతి రోజు	04-33	04-35
12755	కాకినాడ-భావనగర్	గురు	05-53	05-55
17481	బిలాస్‌పూర్-తిరుపతి	బుధ,ఆది	05-49	05-50
17479	పూరి - తిరుపతి	బుధ, ఆది	05-49	05-50
22851	సంత్రాగచ్చి-మంగుళూరు	శుక్ర	06-13	06-15
18045	షాలిమార్-హైదరాబాద్	ప్రతి రోజు	06-33	06-35
17206	కాకినాడ-సాయినగర్‌షిర్డి	సోమ, బుధ, శని	06-24	06-25
22701	విశాఖపట్నం-విజయవాడ	గురు, ఆది	07-48	07-50
12773	షాలిమార్-సికింద్రాబాద్	గురు	08-03	08-05
12805	విశాఖ-లింగంపల్లి	ప్రతి రోజు	08-44	08-45
17221	కాకినాడ-లోకమాన్యతిలక్	బుధ, శని	09-23	09-25
17240	విశాఖ-గుంటూరు	ప్రతీ రోజు	09-59	10-00
22807	సంత్రగాచి-చెన్నై	బుధ, శని	09-43	09-45
22841	సంత్రాగచ్చి-తాంబరం	మంగళ	09-44	09-45
18567	విశాఖ-కొల్లాం	గురు	09-44	09-45
12803	విశాఖ-నిజాముద్దీన్	సోమ,శుక్ర	10-18	10-20
18503	విశాఖ-సాయినగర్	గురు	10-38	10=40
12835	హటియా-బెంగుళూరు	మంగళ,బుధ	11-03	11-05
12376	జసిదీహ్-తాంబరం	గురు	11-04	11-05
18637	హటియా-బెంగళూరు	ఆది	11-04	11-05
22837	హటియ-ఎర్నాకులం	మంగళ	11-04	11-05
18111	టాటానగర్-బెంగళూరు	శుక్ర	11-04	11-05
13351	ధన్‌బాద్-అలప్పుజ	ప్రతి రోజు	11-29	11-30
12863	హౌరా-బెంగుళూరు	ప్రతి రోజు	14-44	14-45
17644	కాకినాడ-పుదుచ్చేరి	ప్రతి రోజు	14-53	14-55
18047	షాలిమార్-వాస్కోడాగామా	మంగళ,బుధ,శుక్ర,ఆది	14-59	15-00
12717	విశాఖ-విజయవాడ	ప్రతి రోజు	15-14	15-15
17250	కాకినాడ-తిరుపతి	ప్రతి రోజు	15-28	15-30
18463	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతి రోజు	15-43	15-45
17488	విశాఖపట్నం-కడప	ప్రతి రోజు	16-39	16-40
12845	భువనేశ్వర్-బెంగళూరు	ఆది	16-29	16-30
12660	షాలిమార్-నాగర్‌కోయిల్	గురు	16-28	16-30

వినోద్ మిశ్రాకు నివాళి



వినోద్ మిశ్రాకు నివాళులర్పిస్తున్న సీపీఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు

పిఠాపురం: గొల్లప్రోలు మండలంలో సీపీఐ ఎంఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో చెందుర్తిలో బుధవారం సీపీఐ ఎంఎల్ లిబరేషన్ నేత వినోద్ మిశ్రా 26వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభలో లిబరేషన్ జిల్లా కమిటీ సభ్యులు కాకర రత్నకుమారి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు ఉద్యమాన్ని ఒక తాటిపై తీసుకురావడానికి వినోద్ మిశ్రా తీవ్రంగా ప్రయత్నం చేశారని, విప్లవ పార్టీని ఒక ప్రజా విప్లవ పార్టీగా తీర్చిదిద్దడంలో అమోఘమైన పాత్ర పోషించారన్నారు. కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ దేశంలో జరుగుతున్న విప్లవ ఉద్యమాల్ని ప్రజా క్షేత్రంలోకి తీసుకురావడానికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ లిబరేషన్ సభ్యులు నక్క మంగమ్మ, కన్నడ రమణ నక్క అప్పన్న కన్నడ లక్ష్మి తంగళ్ల రావయమ్మ తదితరులు పాల్గొన్నారు.

అలజడి

- తీరంలో ఎగసి పడుతున్న కెరటాలు
- వణుకుతున్న తీర ప్రాంత ప్రజలు
- కూలుతున్న మత్స్యకార గృహాలు



కొనపాపపేటలో సముద్ర గర్భంలో కలుస్తున్న తీరం

కొత్తపల్లి: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో సముద్రపు కెరటాలు ఉవ్వెత్తిన ఎగసి పడుతున్నాయి. మత్స్యకారుల గృహాలు కడలిలో కలిసిపోతున్నాయి. మండలంలోని ఉప్పాడ, కోనపాపపేట తీరప్రాంతాల్లో ఉన్న ఇళ్లు కోతకు గురవుతున్నాయి. తీరంలో ఉన్న మత్స్యకార గృహాలలోకి సముద్రపు నీరు చొచ్చుకు రావడంతో మత్స్యకారులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. తీర ప్రాంతానికి రక్షణగా వేసిన జియో ట్యూబ్ గోడ రాళ్లు సైతం అలల తాకిడికి గ్రామంలోకి వచ్చి పడ్డాయి. బీచ్‌రోడ్డులో రక్షణగోడగా వేసిన బండరాళ్ల గోడను సైతం కెరటాల ఉధృతికి రోడ్డుమీదకు పడుతున్నాయి. కెరటాలు రోడ్డు మీదకు ఎగసి పడుతుండడంతో ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు.



ఉప్పాడ తీరంలో కోతకు గురైన రోడ్డు, వృక్షాలు



ఉప్పాడలో కోతకు గురైన గృహాలు